నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | డిసెంబర్ 29. 2024 | www.navatelangana.com

ఫోటో అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక



మిడ్జిల్ :ఫోటో అసోసియేషన్ మండల కమిటీని శనివారం ఫోటోగ్రాఫర్ల అధ్యక్ష అధ్యక్షులు బ్యాలెట్ ఓటింగ్ ద్వారా మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మిడ్జిల్ మండల ఫోటో అసోసియేట్ అధ్యక్షు లుగా కొత్తూరు మహేష్,గౌరవ అధ్యక్షులు వెంకట సాగర్, ఉపాధ్యక్షులు ముబిన్,ప్రధాన కార్యదర్శి బాలరాజ్,కోశాధికారి కళ్యాణ్, ప్రచార కార్యదర్శి మక్సుద్, కార్యదర్శులు అల్లాజీ, రాజు ,పరశురాములు ,ఆంజనేయులు ఎన్నుకున్నారు. అనంతరం మాజీ అధ్యక్షులు సురేష్, నూతన అధ్యక్షులు మహేష్, కమిటీ సభ్యులకు,ఎన్నికల అధికారులకు ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు శ్రీనివాస్, కృష్ణ గౌడ్, రవీంద్ర, శుకుర్, ఫోటో అసోసియేషన్ సభ్యులు బాబా, సురేష్, సిద్ధిక్, మహేష్ ,యాదయ్య ,అలిమ్ ,ప్రవీణ్, కలీం తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్

వాహనదారులకు అనుకూలంగా ఉండేందుకు బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేబిల్లి గ్రామ శివారులో పెద్దరేవెల్లి గ్రామానికి చెందినస్వామి యాదాద్రి పెట్రోల్ బంకును ఏర్పాటు చేయటంతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శనివారం ప్రారం భించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనదారులకు పెట్రోల్ డీజిల్ అవసరం ఉంటే బాలానగర్ వెళ్లి తెచ్చుకో వాల్సిన పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుతం ఇక్కడ పంపు ఏర్పాటు చేయటంతో పెద్దరే వెళ్లి. మొదంపల్లి, చిన్న రేవెల్లి, తిరుమలగిరి, హేమాజీపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు సౌకర్యంగా కలుగుతుందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు వెంకట్ రెడ్డి, కేఎస్ఆర్ వెంకటరెడ్డి. గుమ్మల్ల వెంకటేశ్వర రెడ్డి. తిరుమలగిరి మాజీ సర్పంచ్ హనుమంతు నాయక్ రాజేశ్వర్ రెడ్డి తోపాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జిల్లాలో జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

2025 జనవరి 1 నుండి 31 వరకు స్మైల్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యురాలు ఇందిరా దేవి తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, బాల కార్మికులుగా పని చేస్తున్న చిన్నారుల సమస్యలను పరిష్కరించడం, అక్రమ రవాణాకు గురైన చిన్నారులను రక్షించడం,వారికి పునరావాసం కల్పించి,చట్టపరమైన హక్కులు,రక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పిల్లల హక్కులను కాపాడేందుకు పోలీసు విభాగం ,ఇతర విభాగాలు కలిసి బృందాలుగా ఏర్పడి రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించేందుకు చర్యలు చేపడరని తెలిపారు. గల్లంతైన మరియు బాల కార్మికులుగా బాధపడుతున్న పిల్లలను రక్షించడం సమాజ పునాదులను బలోపేతం చేయడంలో కీలకమైన చర్య అని, "పిల్లల భవిష్యత్తును రక్షించడం ద్వారా సమాజంలో ఒక శక్తివంతమైన మార్పును తీసుకురావచ్చు" అని ఆమె అన్నారు.కార్యక్రమం పిల్లల హక్కులను కాపాడుతూ, వారి భవిష్యత్తు మెరుగ్గా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. చైల్డ్ లైన్ 1098, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పిల్లలకు తక్షణ సాయం అందించబడుతుంది. పిల్లల పేర్లు, సమాచారం, కుటుంబ కట్టుబాట్ల గురించి పూర్తి వివరాలు సేకరించి వారిని వారి కుటుంబాలకు తిరిగి చేర్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమములో అదనపు ఎస్పీ రాములు,చైర్మెన్ నయీముద్దీన్, చైర్పర్సన్ గ్రేస్ , పోలీసు అధికారులు పాల్గొన్నారు

కేంద్రమంత్రి పదవి నుంచి అమీత్‌షాను బర్తరఫ్ చేయాలి


- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య



నవతెలంగాణ మిడ్జిల్

కేంద్రమంత్రి పదవి నుండి అమీత్‌షాను చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై పార్లమెంటులో అంబేద్కర్ పై అనుచిత వాక్యాలుకు నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.అమీత్‌షా వెంటనే దేశ ప్రజలకు పార్లమెంటుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ సాక్షిగా నిండు సభలో రాజ్యాంగ నిర్మాతకు అవమానం జరిగిందన్నారు. అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వెంకటయ్య, బాలస్వామి, అచలయ్య, చెన్నయ్య ,వెంకటేష్, సాయి, చెన్నమ్మ ,లక్ష్మమ్మ భాగ్యమ్మ, శంకరమ్మ, భారతమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటిని ఆన్‌లైన్‌ల్లో నమోదు చేయాలి



నవ తెలంగాణ మిడ్జిల్

ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని ఇండ్లను ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తహసీల్దార్ యూపీ రాజు సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వాడియాల, దోనూర్ గ్రామాలలో ఎంపీడీవో గీతాంజలితో కలిసి ఇండ్లను పరిశీలించారు. ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇల్లు సర్వేను అధికారులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ర్హులైన లబ్ధిదారులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు , సుదర్శన్, ఆంజనేయులు , వెంకటేష్, సుదర్శన్, సాయన్న, విజయలక్ష్మి, రాజశ్రీ,, లాలు, తదితరులు పాల్గొన్నారు.

మా టీచర్లు మాకు కావాలని కస్తూర్బి పాఠశాల విద్యార్థుణుల నిరసన



నవ తెలంగాణ- మిడ్జిల్

పరీక్షల సమయం దగ్గర పడడంతో ఉపాధ్యాయులు లేక పాఠాలు అర్థం కావడం లేదని మా పాఠశాల టీచర్లు మాకు కావాలని కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పాఠశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు తరగతులు నుంచి బయటకు వచ్చి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ, గత 15 రోజుల నుండి కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు ధర్నా చేయడంతో మేము ఎలా చదువుకోవాలని నేషనల్ వ్యక్తం చేశారు. పిఎస్ పాఠశాల చెందిన ఉపాధ్యాయులు వచ్చి పాఠాలు చెప్పడంతో అర్థం గాక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడటతో విద్యార్థులలో ఆందోళన పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను నిరసన తెలుపుతున్నారని సమాచారం తెలుసుకున్న ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు,మండల విద్యాధికారి, సుధాకర్ కస్తూర్బా గెలుచుకొని విద్యార్థులతో మాట్లాడారు. మీ ఉపాధ్యాయుల సమస్య ప్రభుత్వం చేతిలో ఉందని త్వరలో ఉపాధ్యాయుల సమస్యలు తీరుతాయని విద్యార్థులు ఎవరు కూడా ఆందోళన గురి కాకుండ పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలని విద్యార్థులకు సూచించారు.మీ సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థులకు చెప్పారు. అనంతరం విద్యార్థులు నిరసన విరమించి క్లాస్ రూమ్ లోకి వెళ్లారు.

- ఒక ఏడు పూస్తే... రెండేళ్లు కాతకు రావు
- వరుస నష్టాలు.. మామిడిని తొలగిస్తున్న రైతులు
- ఆందోళనలో మామిడి రైతులు

చిగురాకులు మామిడి పూతకు ముప్పు

వేసవి విరగపూసే మామిడికి ఈసారి ప్రతికూల వాతావరణం నెలకొన్నది. వేసవికి ముందు శీతాకాల సమయంలో చల్లటి వాతావరణముంటే పూతకు బదులు కొత్తగా ఆకులు వస్తాయి. ఇలా ఆకులొస్తే... ఇక అచెట్టు పూత పూయదు. ఒక ఏడాది మామిడి తోట పూస్తే.. రెండేళ్లు పూతకు రాకుండా ఉంటుంది. పండ్ల తోటలలో రుచికరమైన పండ్లుగా పేరుగాంచిన మామిడి తోటలను అధికంగా కౌలు రైతులు సాగు చేస్తారు. ఈ సారి మామిడి తోటలు సరిగ్గా పూత పూసి కాత కాసే పరిస్థితులు లేవు. దీంతో కౌలు రైతులు బాగా నష్టపోయే అవకాశాలున్నాయి.ముఖ్యంగా దేశంలోనే కొల్లాపూర్ మామిడికి మంచి పేరుంది. మామిడికి మంచి మార్కెట్ కల్పిస్తే... నష్టాల నుంచి రైతులను నష్టల నుంచి కాపాడవచ్చని రైతు సంఘాలు నాయకులు తెలిపారు.మిగితా పంటల మాదిరిగా బీమాతో పాటు నష్టపరిహారం ,గిట్టుబాటు ధర కల్పిం చాలని కౌలు రైతులు కోరుతున్నారు.





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మామిడి తోటలు అధికంగా ఉన్నాయి. ముఖ్యంగా కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నాగర్‌కర్నూల్, జడ్చర్ల పరిధిలో బేనేషాన్ రకం మామిడితోటలు అధికంగా ఉన్నాయి. సాధారణంగా వేసవికి రెండు నెలల ముందునుండే మామిడి పూతకు వస్తోంది.మామిడి పూతకు వచ్చే దశలో వాతావరణం పొడిగా ఉండాలి. అయితే ఈసారి అధిక వర్షాలు కురవడ మేగాక వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉంది. ఉదయం 10 గంటల దాకు రాత్రంతా తేమ, మంచు కురుస్తోంది. ఇలా కురువడం వల్ల మామిడి పూతకు బదులు కొత్త ఆకు వస్తోంది.మామిడి పూత వచ్చే సమయంలో ఆకులు చిగురిస్తే...ఇక పూత వచ్చే అవకాశాల్లేవు. రైతులు పూతకు వచ్చే రెండు నెలకు ముందే చెట్లకు నీళ్లు కట్టడం ఆపేస్తారు. ఈసారి పూతకు వచ్చే దశలో అనుకూలమైన వాతావరణం లేకపోవడంతో మామిడి సాగుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలోనే 75 వేల ఎకరాలు, వన పర్తిలో 34వేల ఎకరాలు,గద్వాలలో 25 వేలు, మహబూబ్‌నగర్‌లో 14 వేలు, నారాయణపేటలో 10 వేల ఎకరాలు మామిడి తోటలు సాగు చేస్తున్నారు. గత నాలుగేండ్లుగా మామిడిలో ఆశించిన స్థాయిలో దిగుబడి రాక పోవడంతో రైతులు మామిడ తోటలను తొలగిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా సీసీ కుంట మండల పరిధిలోని అమ్మపూర్‌లో సోంబూపాల్, రాంబూపాల్‌లు తమకున్న 50ఎకరాల మామిడి తోటలను తొలగించి ఇతర పంటలు సాగు చేస్తున్నారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం దగడపల్లిలో రైతు బాల స్వామి రెండు ఎకరాల మామిడి తోటలను ధ్వంసం చేసి వేరుశనగ పంటలను సాగు చేస్తున్నారు. కొల్లాపూర్, అచ్చంపేట పరిధిలో సుమారు 15 వేల ఎకరాలకు పైగానే పూతకు బదులు చిగురాకు రావడంతో ఇక పూత వచ్చే అవకాశాలు లేవని రైతులు తెలిపారు. నిలువునా మునుగుతున్న కౌలు రైతులుజిల్లాలో మామిడి తోటలను అధికంగా సాగు చేసేది కౌలు రైతులే. వీళ్ల రైతుల నుంచి 3-5ఏండ్ల పాటు తోటలను కౌలుకు తీసుకుంటారు.కౌలు రైతులు ఐదేళ్లపాటు తోటలను కాపాడుతూ...వచ్చిన దిగుబడి ఆధారంగా జీవనం సాగిస్తారు.ఎకరాకు ఏడాది 50 వేల నుంచి లక్షన్నర వరకు కౌలు తీసుకుంటారు.ఉమ్మడి జిల్లాలో కౌలు రైతులు 10 వేల మందికి పైగానే ఉన్నారు. వీరు ప్రతి ఏటా లక్షల్లో నష్టపోతున్నారు. మిగితా పంటల మాదిరిగా నష్టపోయిన రైతులకు పరిహారంతో పాటు దిగుబడికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

గిట్టుబాటు ధరలేకనే మామిడి పంటను తొలగించాం.

ఇతర పంటల పోల్చితే మామిడి పంట వల్ల నష్టాలు తప్ప లాభాలు ఏమి లేవు.ఈ పంట వేసిన తర్వాత ఐదు ఏండ్లపాటు దిగుబడి రాదు. అతర్వాత వచ్చినా...అది గిట్టుబాటు కావడం లేదు. ముఖ్యంగా ఒక ఏడాది దిగుబడి వస్తే.. మరో ఏడాది రావడం లేదు. అందుకే రెండు ఎకరాల మామిడి తోటను తొలగించాం.

బాలస్వామి, రైతు దగడపల్లి, చిన్నంబావి, వనపర్తి జిల్లా

మామిడి తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

ప్రతిఏటా మామిడి దిగుబడి తగ్గుతోంది. కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం కౌలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలి. నష్టపరిహారంతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలి.

శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

కేరింతలు కోలాహలం బాలోత్సవం

- ముగిసిన పిల్లల జాతర



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ ఇంట్లో పిల్లలమర్రి బాలోత్సవం నిర్వహించిన రెండు రోజుల పాటు పిల్లల జాతర కేరింతల కోలా హలం ఆటపాటలతో ముగిసినట్లు కమిటీ నాయకులు తెలిపారు. శనివారం ముగింపు సందర్భంగా పిల్లల బాలోత్సవం కమిటీ అధ్యక్షులు బి జనార్దన్ ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రతిభ కోశాధికారి వీరాంజనేయులు మాట్లాడుతూ కల్చరల్ విద్యా విభాగం సంబంధించి పల్ వీవెంట్లలో జిల్లాలోని పలు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలకు చెందిన ఐదువేల మంది విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొన్నట్లు వెల్లడించారు.గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు మెమొంటాలను బహుకరించారు. ఈ ముగింపు కార్యక్రమానికి బాలోత్సవాల రాష్ట్ర కమిటీ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసిందేకు బాలోత్సవాలు పెట్టామన్నారు.ఈ ఈవెంట్స్ ఎంతో ఉపయోగ పడతాయని వారు తెలిపారు.





విద్యార్థులకు ఉచిత డిజిటల్ విద్య బోధన : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కార్పొరేట్ స్థాయిలో మహబూబ్ నగర్ నియోజకవర్గం లో విద్యార్థులకు ఉచితంగా డిజిటల్ విద్యా బోధన చేయాలని శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మహబూబ్ నగర్ పట్టణం లో ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు డిజిటల్ కాంటెంట్ పై శిక్షణా కార్యక్రమం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యేలా 3 సంవత్సరం ల పాటు 150 మంచి నిపుణులైన ఉపాధ్యాయులు, ఎనిమెటర్ లు కొన్ని కోట్ల రూ.లు ఖర్చు తో ఎంతో శ్రమించి అద్బు తంగా డిజిటల్ కాంటెంట్ రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ డిజిటల్ కాంటెంట్ ను స్పాన్సర్ల సహాయంతో ఉచితంగా మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని అన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు బోధన చేసేందుకు డిజిటల్ కాంటెంట్ లోడ్ చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా క్లిష్టమైన సైన్స్ సబ్జెక్ట్ లు,భౌతిక, రసాయన,జీవ శాస్త్రం లోని పాఠ్యాంశాలు బొమ్మల తో ఉపాధ్యాయుడు బై లింగ్యువల్ తెలుగు, ఇంగ్లిష్ లో విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధించటం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులకు శ్రమ తగ్గుతుందన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థం అవుతు ందని ఆయన అన్నారు.ఉపాధ్యాయులు కూడా సులభంగా బోధించగలరని అన్నారు. నియోజకవర్గం లో అన్ని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించాలని జిల్లా విద్యా శాఖ అధికారికి ఆయన సూచించారు.జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే గారు ఇచ్చిన ఈ యొక్క సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని మన పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు డిజిటల్ కంటెంట్తో విద్యాబోధన చేయవ లెనని దాని ద్వారా విద్యార్థు లందరికి కూడా సులభంగా అర్థమవు తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథా లయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, బాలు యాదవ్ దుంకుడు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బాసిత్ ఉపాధ్యాయులు ఫసియొద్దిన్ సాయి బాబా, మురళి ,అశోక్ పాల్గొన్నారు.

ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి : సీఐటీయూ





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల అమలు చేయాలని గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎన్నో రూపాలుగా దశలవారీగా పోరాటం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి పట్టవా అని సిఐటియు టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్ ప్రశ్నించారు. శనివారం 2 వ రోజు సమ్మెలో భాగంగా మహబూబ్ నగర్ రూరల్ ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో రూపాలుగా దశల వారి ఆందోళన చేసిన, చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టిన, కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. టోకెన్ సమ్మె ద్వారా అయినా సమస్యలు పరిష్కరించాలన్నారు. కనీస వేతనాలు అమలుపరచాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని ,బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని , రిటైర్మెంట్ బెన్ఫిట్ ఇవ్వాలని,జీవో 60 ప్రకారంగా వేతనాలు చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని తెలిపారు. టోకెన్ సమ్మెను రెండవ రోజు మండల కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల అమలు చేయాలన్నారు.ఇందులో గ్రామప ంచాయతీ ఉద్యోగ కార్మికులు సిఐటియు తదితరులు పాల్గొన్నారు.

మిడ్జల్ :తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు 18 వేల రూపాయలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి టోకెన్ సమ్మె, చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. అనంతరం తహసీల్దారు యూపీ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వెంకటయ్య ,చెన్నయ్య వెంకటేష్, ప్రశాంత్, నారాయణ రెడ్డి, సాయి, చెన్నయ్య, రెడ్యానాయక్ ,నర్సింలు ,జంగయ్య, లక్ష్మమ్మ ,చెన్నమ్మ, శంకరమ్మ భాగ్యమ్మ, మంగమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్స్ అందజేత



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్/ హన్వాడ

బుద్ధ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ ద్వారా అనువాదం మండలంలోని విద్యార్థులకు సహాయం అందిం చడమే లక్ష్యంగాపనిచేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. శనివారం హన్వాడ మండలం కొనగట్టుపల్లి, తిరుమలగిరి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థులకు షూ,శాండిల్స్, స్టడీ ,ఫుడ్ మెటీరియల్స్ అందించారు. ఈ సంస్థ సింగపూర్ బ్రాంచ్ ద్వారా ఇదివరకే గుండ్యాల ప్రాథమిక పాఠశాల యొక్క 40 మంది విద్యార్థులని దత్తత తీసు కొని విద్యకు సంబంధించిన అవసరాల నిమిత్తం ప్రతినెల అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రభుత్వ స్కూళ్లలో స్టడీ బెంచెస్ టీషర్ట్స్ ,స్వెటర్స్ మ్యాట్స్, స్టడీమెటీరియల్స్ ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ఏషియా చాప్టర్ ఇంచార్జ్ వినరబుల్ చూమన్, హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షులు మాతాజీ ఉపెక్క, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, సభ్యులు డాక్టర్ నాగయ్య, పత్తిపురం బాలకృష్ణయ్య, సుజాత బర్వా ,సునీల్ బర్వ, గ్రామ పెద్దలు శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ క్రీడాకారులకు సువర్ణ అవకాశం: ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

గ్రామీణ క్రీడాకారులకు సియం కప్ ఓ సువర్ణ అవకాశం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ 2 రోజు కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో కలిసి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సియం కప్ 2024 కు మహబూబ్ నగర్ వేదిక కావడం సంతోషంగా ఉందని, 33 జిల్లాలకు చెందిన బాలికలు మరియు బాలుర జట్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి బడ్జెట్ పెంచడం, మినీ స్టేడియాలను నిర్మాణం చేపట్టుచున్నట్లు ఆయన తెలిపారు. స్పోర్ట్స్ యునివర్సిటీ ఏర్పాటు చేసి ప్రతి జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ అథారిటీ లను అనుసంధానం చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికితీసి ఒలింపిక్ క్రీడలలో మన రాష్ట్ర ప్రాతినిధ్యం వహించే విధంగా మేము అడుగులు వేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డివైఎస్ఓ శ్రీనివాస్, కురుమూర్తి, బుద్ధారం సుధాకర్ రెడ్డి, ఏర్పుల నాగరాజు, రమేష్ ముకుందం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-గండీడ్



మండల పరిధిలోని సాలార్ నగర్ గ్రామానికి చెందిన హరిజనఎల్లప్ప శనివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సేవా రత్న అవార్డు గ్రహీత భారతీయ జనతాపార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఓటీసీ మోర్చా వెన్న ఈశ్వరప్ప మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,తాను అందు బాటులో లేనందున తన అనుచరుల ద్వారా అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు గడ్డమీది మల్లయ్య,బద్రిశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి,శక్తి కేంద్రం ఇన్చార్జులు జ్ఞానేశ్వర్,బంటు కృష్ణయ్య, గ్రామబూత్ అధ్యక్షుడు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మురికి నీటిని వదులుతున్నారని కార్యదర్శికి ఫిర్యాదు


నవతెలంగాణ -నవాబ్ పేట



మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి ఐదవ వార్డులో రోడ్డు మీద మురికి నీటిని వదులుతున్నారని ఆ వార్డు ప్రజలు పంచాయతీ కార్యదర్శి శ్రీలతకు ఫిర్యాదు చేశారు.రోడ్డుపై వదిలే మురికి నీటిని వదలడం వల్ల తమ కుటుంబాలకు పిల్లలకు అనారోగ్యానికి గురి అవుతున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నారు.మురికి నీటిని వదలకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. తమ కుటుంబాలు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఫిర్యాదు చేసిన వారు ఐదవ వార్డు సభ్యులు మైబు,నాయకులు రవిందర్ ,రాజేందర్ గౌడ్, చెన్నయ్య, మాసమ్మసత్యనారాయణ ఉన్నారు.

104 ఉద్యోగుల వేతనాలు ఇవ్వాలి

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



మహబూబ్నగర్ జిల్లాల్లో 104 ఉద్యోగుల బకాయి వేతనాలు తక్షణమే ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయవర్ధన్ రాజు విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. 2014 అక్టోబర్ వరకు ఆరు నెలల వేతనాలు రాక ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం జీవో ద్వారా 12 కోట్ల 56 లక్షలు విడుదల చేసినట్లు తెలిపిన ఇప్పటివరకు జీతాలు అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

చిన్నారులకు పలకలు అందజేత



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని పెన్నిచర్ల గ్రామంలో శనివారం అజపాక సరిత (సింగిల్ విండో డైరెక్టర్) మాసన, దంపతుల కుమారుడు కీర్తిశేషులు ఉదయ్ జన్మదిన సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల లో చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



నవ తెలంగాణ వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరా ల గ్రామంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహ కారంతో ఏర్పాటుచేసిన 150 ఎల్ఈడి వీధి దీపాలతో పాటు, బస్టాండ్ చౌరస్తాలో , గుడి చౌరస్తా దగ్గర ఏర్పాటు హైమాస్ట్ లైట్లు ను నాగర్ కర్నూల్ పర్యా టక అధికారి కల్వరాల నరసింహ ప్రారంభం చేశారు. లైట్ల ఏర్పాటుకు సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నరసింహ యువకులు తదితరులు పాల్గొన్నారు

నల్గొండకు భారీగా తరలిన ఉపాధ్యాయులు



నవ తెలంగాణ -వనపర్తి

ఈనెల 28, 29 ,30 తేదీలలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ మహాసభ సందర్భంగా నల్గొండకు వనపర్తి నుంచి భారీ ఎత్తున ఉపాధ్యాయులు తరలివెళ్లారు. 8 తుఫానులు, రెండు కార్ల వాహనాలలో వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎండి హమీద్ ప్రారంభించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని, నూతన విద్యా విధానంలో వస్తున్న మార్పులపై చర్చించుకున్నట్లు వారు తెలిపారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవిప్రసాద్ గౌడ్ ,డి కృష్ణయ్య ఉపాధ్యక్షులు బి. వెంకటేష్ ,కే.జ్యోతి, అశ్విని, శ్రీనివాస్ గౌడు, తిమ్మప్ప, చిరంజీవి,చంద్రయ్య, మురళి, అయోధ్య రాముడు, డి.రాముడు, నరసింహ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

10 లీటర్ల నాటు సారా పట్టివేత

- వనపర్తి ఎక్సైజ్ ఎస్సై సంధ్యారాణి



నవ తెలంగాణ -వనపర్తి

సారా తయారు చేసిన, విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని వనపర్తి ఎక్సైజ్ ఎస్సై సంధ్యారాణి హెచ్చరించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు శనివారం వనపర్తి మండలం చిట్యాల దగ్గర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో చిట్యాల పడమటి తండా నుండి చిట్యాల గ్రామానికి 10 లీటర్ల నాటు సారాను తరలిస్తున్న కేతావత్ దీప్లా ను అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చెరుకు రైతుల సమస్య పరిష్కారానికి ఉద్యమించాలి


- చెరుకు రైతు సంఘం



నవతెలంగాణ- ఆత్మకూర్

చెరుకు రైతుల సమస్య పరిష్కారానికి ఉద్యమించాలని చెరుకు రైతు సంఘం నాయకులు అన్నారు. జిల్లా చెరుకు రైతు సంఘం సమావేశం శనివారం అమర చింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా రాజన్న వహించారు. ఈ సమావేశంలో చెరుకు మద్దతు ధర కల్పించుకోవడానికి కృషి చేయాలని, పలు సమస్యల పరిష్కారానికి ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు..భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు, ఇదివరకు సాధించిన విజయాల గురించి తెలపడం జరిగింది .ఇదివరకు డ్రిప్ సబ్సిడీ క్రింద గల సమస్యను పరిష్కరించుకున్నట్లు వారు పేర్కొన్నారు. చెరుకు సప్లై చేసిన రైతుల డబ్బులు నెల రోజుల్లోపు రైతు ఖాతాలో దమచేయడాలని ఒప్పుకొని, రైతు ఖాతాలు విధిగా దమ చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవి, వాసారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాధితురాలిని పరామర్శించిన చిన్నారెడ్డి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం రామన్ పాడ్ గ్రామ మాజీ సర్పంచ్ చాపల సువర్ణమ్మకు ఇటీవల కాలుకు ఫ్యాక్చర్ కావడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరింది.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి బాధితురాలిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్య సిబ్బందికి సూచించినట్లు గ్రామ నాయకులు వెల్లడించారు.వీరి వెంట మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు శ్రీదర్ రెడ్డి,నాయకులు ఉన్నారు.

విద్యార్థుల ఎదుగుదలకు ఎనలేని కృషి

నవతెలంగాణ - మదనాపురం

విద్యార్థుల ఎదుగుదల,పాఠశాల అభివృద్ధికి తమ పాఠశాల సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నట్లు భారతి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఎండి ఖాజామైనద్దిన్ అన్నారు.మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలో భారతి టాలెంట్ స్కూల్ కి సంబంధించి 2025 సంవత్సర నూతన క్యాలెండర్ లను ఆవిష్కరించారు.ఎన్నో సంవత్సరాలుగా నడుపుతున్న పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థినీలు చక్కని చదువులు చదివి ఉన్నతంగా ఎదిగారని వెల్లడించారు. చదువులతో పాటు తల్లితండ్రుల ప్రోత్సాహంతో పాఠశాలను అభివృద్ధి చేస్తూ మంచి మన్ననలు పొందుతున్నట్లు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రజియా బేగం, సత్యావతమ్మ,మమత,అలివేలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

- ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- జేఏసీ నాయకులు



నవ తెలంగాణ - వనపర్తి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడతామని తెలంగాణ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. సమ్మెలో భాగంగా శనివారం రెండవ రోజు మర్రికుంట పాల కేంద్ర నుంచి భారీ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, టియుసిఐ జిల్లా నాయకులు ఏదుట్ల కురుమయ్యలు అధ్యక్షత వహించారు. ఈ సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, టి యు సి ఐ జిల్లా కోశాధికారి సి. రాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్, ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా కార్యదర్శి గణేష్ మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు ఎన్నో రూపాలుగా దశల వారీ ఆందోళన చేసిన, చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టిన, కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, శుక్ర ,శనివారం చేపట్టిన టోకెన్ సమ్మె ద్వారా అయినా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలుపరచాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలన్నారు. బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్ ఇవ్వాలని, జీవో 60 ప్రకారంగా వేతనాలు చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, సెలవులు, బట్టలు, సబ్బులు ,నూనెలు, పనిముట్లు ఇవ్వాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా టోకెన్ సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. ర్యాలీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు పరచాలన్నారు. జీవో 60 ప్రకారంగా వేతనాలు ఇవ్వాలని, వేధింపులు ఆపాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా ప్రజాకవి జనజ్వాల, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఇందులో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు.హనిఫ్, ఎల్లయ్య, శ్రీను, పుష్ప, గోవిందమ్మ సుబ్బయ్య, కరీం, కురుమయ్య, ఘట్టమ్మ సుగ్రీవుడు, వెంకటయ్య జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

- అనధికారిక సెలవుల్లో ఉంటున్న పంచాయతీ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలి
- ఎంపీడీఓ లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ పాన్‌గల్

పానగల్ మండల పరిధిలోని అన్నారం తండా, కేతపల్లి, విపనగండ్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ విధుల్లో పాల్గొనకుండా అనధికారిక సెలవుల్లో ఉంటున్న పంచాయతి కార్యదర్శులపై, ఇతర సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశిం చారు. ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ఇంది రమ్మ ఇండ్ల సర్వేను ప్రతిరోజు పర్యవేక్షిం చాలని చెప్పారు. సర్వే చేస్తున్న సిబ్బంది వద్ద తప్పని సరిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సంబంధించిన ఇండ్ల జాబితా ఉండాలని, దాని ప్రకారమే సర్వే చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను వేగంగా పూర్తి చేసేం దుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతిరోజు సర్వే సిబ్బంది తమకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పానగల్ మండల ఎమ్మార్వో సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో గోవిం దరావు, వీపనగండ్ల ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మా ర్వో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష సమావేశం





నవతెలంగాణ- వనపర్తి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, సర్వే చేస్తున్న సిబ్బందితో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే అషామాషిగా చేయవద్దని, నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేవిధంగ సర్వే జరగాలని ఆదేశించారు. అర్హత ఉన్న వారికి కాకుండా అనర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా తప్పులు చేస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే చేసే ముందు రోజు దరఖాస్తుదారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఇల్లు ఫోటో అందులో ఉన్న మౌలిక వసతుల ఫోటో తీసుకోవాలని, అదేవిధంగా కొత్తగా ఇల్లు నిర్మించుకొనున్న ఖాళీ స్థలం ఫోటో తీసుకొని జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు . స్వంత స్థలం కాకుండా ప్రభుత్వ స్థలం చూపిస్తే అంగీకరించవద్దని సూచించారు. సర్వే అనేది చాలా నాణ్యతతో కూడినదై ఉండాలని ఆదేశించారు.సర్వే సకాలంలో పూర్తి చేయాలని, అదే సమయంలో నాణ్యతతో కూడినదై ఉండాలని ఆదేశించారు. లాగిన్ లు తీసుకొని సర్వే చేయకుండా ఉన్న సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటి వరకు లక్ష్యం మేరకు సర్వే పూర్తి చేయని మండల అధికారులపై కలక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 27 నాటికి వనపర్తి జిల్లాలో 84141 దరఖాస్తులు సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జడ్పి సీఈఓ యాదయ్య డి.పి. ఓ సురేష్, హౌసింగ్ డి.ఈ విటోబా, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

30న పాదయాత్రను విజయవంతం చేయాలి

- విజయవంతంగా మూసినా నిరాహార దీక్ష శిబిరం



నవతెలంగాణ -పాన్‌గల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని, ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే జనవరి 30వ తేదీ చలో కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జబ్బర్ అన్నారు. పాన్గల్ మండలం గ్రామంలో నా రోజులు పాటు నిరాహార దీక్షలు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం నిరహార దీక్షలు చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయా లన్నారు. రేమూద్దుల గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. హై స్కూల్ బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేయాలని, గ్రామాన్ని నాలుగు వైపులా బీటి రోడ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఏదుట్ల నుండి సింగా యపల్లి వరకు డబల్ రోడ్డు వేయాలని తెలిపారు. కాశీంనగర్ నుంచి రేముద్దుల నుండి పాన్గల్ బీటి రోడ్ ఇవ్వాలని హరులైన వారందరికీ ఇంద్ర మా ఇల్లు ఇవ్వాలని రెండు లక్షల రుణమాఫీలు రైతులకు అమ్ములు చేయాలని సీసీ రోడ్లు, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు ,పశువుల దవఖాన ఏర్పాటు చేసి డాక్టర్ నియమించాలన్నారు. అనంతరం పాన్‌గల్ డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏం బాల్య నాయక్ , మండల జిల్లా కమిటీ సభ్యులు జి వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు ఏం వెంకటయ్య ,మండల భగత్ నాయకులు కే వెంకటయ్య , గ్రామ కార్యదర్శులు మల్లేష్ ఎండి కాజా బాల్ రెడ్డి ,విద్యార్థుల సంఘాలు యువజన సంఘాలు నాయకులు ఇతరులు పాల్గొన్నారు

నిరుపేదలందరికీ ఇండ్ల నిర్మాణానికి డబ్బులు ఇవ్వాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి పట్టణంలో నిరుపేదలైన వారందరికీ ప్లాట్లు ఉండి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వము ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డి కురుమయ్య డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న మూడోరోజు రిలే నిరాహార దీక్షలకు ,డి, కురుమయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాట్ లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. రోడ్ల నిర్మాణం పూర్తిచేసి నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలన్నారు. వనపర్తి పట్టణంలో పాత బస్టాండ్ ను ప్రారంభించాలని, అక్కడ ఉండే చిరు వ్యాపారులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. గతంలో ఆర్టీసీ డిఎంను కలిసి వినతి పత్రం ఇచ్చామన్నారు. జనవరి ఫస్ట్ వరకు వినియోగం లోకి తెస్తామని చెప్పారని, కానీ నేటి వరకు దాని పనులు ప్రారంభి ంచడం లేదని, తక్షణమే ప్రారంభించాలన్నారు. అర్హులైన వారందరికీ డబల్ బెడ్రూంలు ఇవ్వాలని, లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీగా పెద్ద ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.సాయంత్రం రిలే దీక్షల ముగింపు సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి, బాల్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి ముగింపు చేశారు. ఈ దీక్షలో టౌన్ కార్యదర్శి ముమ్మడి పరమేశ్వర చారి, టౌన్ కమిటీ సభ్యులు గంధం మదన్, గంధం గట్టయ్య, ఎల్, బిసన్న, జి, బాలస్వామి, ఏ.రమేష్, జి, బాలపిరు,జి, కుమార్, సాయిలీల ,ఉమా,కవిత,మహేష్, మద్దిలేటి, శ్యామల ,పార్వతి, దీక్షకు మద్దతిచ్చిన వారు , జిల్లా కార్య దర్శి వర్గ సభ్యురాలు, ఎ, లక్ష్మి,నందిమల్ల రాములు, పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి:సీపీఐ(ఎం)



నవతెలంగాణ- వీపనగండ్ల

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి మహబూబ్ పాషా,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం వెంకటేష్ అన్నారు. చిన్నంబాయి మండల పరిధిలోని గూడెం గ్రామంలో అర్హులైన పేదలం దరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరు కుంది. వారుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పూరి గుడిసెలు, రేకుల షెడ్యూల్లో, మట్టి మిద్దెలలో నిరుపేదలు కుమారులు కోడళ్ళతో రెండు మూడు కుటుం బాలు ఓకే ఇంట్లో జీవనం సాగిస్తున్నాయన్నారు. వారిఅందర్నీ గుర్తించి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్యదర్శి బత్తుల విక్రమ్ యాదవ్ దీక్షలు చేస్తున్న దగ్గరికి చేరుకొని వారి సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చి, దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేపించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నాయకులు కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కుమార్ గ్రామ శాఖ కార్యదర్శి రంగన్న, వెంకటయ్య గుడిసె వాసులు పద్మ మద్దమ్మ ,సువర్ణ, లక్ష్మి, మంజుల ,వెంకటమ్మ, చిట్టెమ్మ, కమ్మరి జయమ్మ ,గణేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు

పాలకులు మారుతున్న తాటిపాముల తండా గిరిజన బ్రతుకులు మారడం లేదు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు



నవతెలంగాణ పెబ్బేరు

పాలకులు మారుతున్న జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న తాటిపాముల తాండ గిరిజనుల బ్రతుకులు మారడం లేదని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం ఆంజనేయులు అన్నారు. శనివారం శ్రీరంగాపురం మండలం తాటి పాముల కుంటివాని తాండ ను సందర్శిం చడం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలో 22 గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నాయి అన్నారు. ఈ తాండా ఏర్పడి 100 సంవత్సరాలు పైబడి అయినా ఇప్పటికీ ప్రభుత్వం నుంచి తరతరాల నుండి ఇండ్లకు నోచు కోలేని కుటుంబాలు 11 కుటుంబాలు ఉన్నవి.పూర్తిగా భూమి లేని కుటుంబాలు కూడా ఉన్నాయన్నారు.



జూనియర్ కళాశాల అకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ ఇంటర్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి, లెక్చరర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన విద్య ప్రణాళికలను, రికార్డులను, విద్యార్థుల హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ టెస్టు పరీక్షల రిజల్ట్, వార్షిక పరీక్షలకు ప్రిపరేషన్, విద్యార్థుల లాంగ్ ఆబ్సెంట్ గురించి తనిఖీ చేసి అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచడమే కాక రిజల్ట్స్ శాతాన్ని పెంచాలని సూచించారు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగర్‌కర్నూల్ జిల్లాలో చక్కటి విద్యను అందిస్తూ ప్రిన్సిపాల్, లెక్చరర్స్ సమిష్టి కృషితో మంచి ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో జరగబోయే వార్షిక పరీక్షల్లో 100శాతం రిజల్ట్స్ తేవాలని ఆదేశించారు. కళాశాలకు కావాల్సిన మౌళిక సౌకర్యాలు త్వరలోనే అందిస్తామన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవాలని, కళాశాలకు రెగ్యులరుగా హాజరై మంచి రిజల్ట్స్ తీసుకొని కల్వకుర్తి కళాశాలకు ఇంకా మంచి పేరు తేవాలన్నారు. ప్రిన్సిపాల్ కళాశాలలో విద్యార్థులకు చక్కటి యూనిఫామ్, ఐడి కార్డ్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించేలా కృషి చేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, సదానందం గౌడ్, మహబూబ్ అలీ, మల్లేష్ భీమేష్, రాజేష్, బాలరాజ్, శ్రీనివాస్, మల్లికార్జున్ పరశురాం, శ్రీనివాస్, జుబేర్ గిరిబాబు, లక్ష్మీకాంత్ సాగర్ పాల్గొన్నారు.

మన్మోహన్ మృతి పట్ల కాంగ్రెస్ సంతాపం

నవతెలంగాణ - బల్మూరు



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల బల్మూరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి సంతాపం ప్రకటించారు. దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు ఎంతో ఉన్నతమైన పరిపాలన కొనసాగించారన్నారు. ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి తోడ్పడేలా ఎంతో కృషి చేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడరు. కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ నాయకున్ని కోల్పోవడం తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖదీర్ కాశన్న యాదవ్ మహేష్ తదితరులు ఉన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖోఖోకు ఎంపిక



నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయి మహిళల ఖోఖో సెలెక్షన్ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు సూచనలు, ఖోఖో క్రీడలో ఎలా రాణించాలో ఆటలోని మెళకువలను క్రీడాకారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్యలత కాటన్ మిల్ కార్మిక నాయకులు సూర్య ప్రకాష్, వైస్ చైర్మన్ షాహెద్, నాయకులు సూరి, నిర్వాహకులు జేఏ.విలియం, రాజు, పురం చందర్, మోహన్ లాల్, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ తపాలా భీమా చేయించుకోవాలి

- వనపర్తి డివిజన్ తపాలా పర్యవేక్షకులు భీమన్న

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



అర్హత ఉన్న ప్రతిఒక్కరూ తపాలా భీమా చేయించుకొని ఆర్థిక లబ్ధి, కుటుంబానికి ఆసరాగా కల్పించాలని వనపర్తి డివిజన్ తపాలా పర్యవేక్షకులు భూమన్న అన్నారు. శనివారం మండలంలోని గంట్రావుపల్లి తపాలా కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా జీవిత భీమా, ప్రమాద భీమా అందిస్తున్నమన్నారు. కేవలం రూ.599 చెల్లించి పది లక్షలు ప్రమాద భీమా పాలసీ పొందే అవకాశం తపాలా శాఖలో ఉందని సూచించారు. అలాగే ప్రతి మహిళా పొదుపు అలవాటు చేసుకోని పోష ణలో భాగస్వామి కావాలన్నారు. ఇంటింటికి తపాలా పొదుపు పథకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తపాలా ద్వారా అందిస్తునామని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డివిజన్ పర్యవేక్షకులు భూమన్నను తపాలా సిబ్బంది గోపాల్ రావు, భవాని గౌడ్ శాలువా కప్పి సన్మానించారు.

బాధితునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరటి శ్రీశైలం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గోరటి శ్రీశైలం అనారోగ్య ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన యువ నాయకులు మొక్తాల రమేష్‌కు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. రమేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు చేయించుకోవాలని సూచించారు. శ్రీశైలం కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని రమేష్ హామీ ఇచ్చారు. ఆయన వెంట కృష్ణయ్య, బాబా, గోరటి కృష్ణ, మహేష్ ముదిరాజ్ ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) మండల నాయకులు అజ్జపాగ సురేష్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ శనివారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని బొందలపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల నాయకులు అజ్జపాగ సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం గ్రామాలలో అధికారులు యాప్ ద్వారా అర్హులైన వారిని ఇండ్లను నమోదు చేయడం జరుగుతుందన్నారు. మట్టి మిద్దెలలో, కట్టె కప్పు, పూరి గుడిసెలలో నివాసముంటున్న కుటుంబాల అందరికీ రాజకీయ పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను గ్రామసభ నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు ఒకే విడతలో ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సుభాష్, భాస్కర్, శివ, కష్ణయ్య పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు



బిజినేపల్లి : మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అలర్మెల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం వైభవంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. ధనుర్మాసం ప్రారంభమైనప్పటి నుంచి గత 12 రోజులుగా దేవాలయంలో ప్రతిరోజు తెల్లవారుజామున 5 గంటలకు స్వామి వారికి సుప్రభాత సేవ, తిరుప్పావై సేవా కాలం, గోదా అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమార్చన పుష్పార్చన, మహా మంగళ హారతి వేదమంత్రోచరణలో మధ్య నిర్వహించారు. ప్రత్యేక నైవేద్యాలను ఆరిగింపులు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు జయంత్ శుక్ల, చక్రపాణి, ఆలయ సిబ్బంది బాబయ్య, వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక రాష్ట్ర 6వ మహాసభలకు తరలిన టీఎస్ యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



ఈ నెల 28, 29, 30 తేదీలలో నల్లగొండలో జరగబోయే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక 6వ మహాసభలకు కొల్లాపూర్ డివిజన్ నుంచి యూటీఎఫ్ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మేం పొందిన ఉద్యమ ఫలాలను గుర్తు చేసుకుంటూ, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, సమాన విద్యా అవకాశాల కోసం, నిబద్ధత గల సంఘంగా బాధ్యతలను హక్కులను సమానంగా బేరీజు వేసుకుంటూ సమాన దృక్పథంతో భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన కోసం 'అందరి కోసం ఒక్కరం - ఒక్కరి కోసం అందరం' అనే నినాదంతో ఉద్యమ స్ఫూర్తిని రాష్ట్ర నలు దిశల చాటుతామని అన్నారు. కార్యక్రమం లో బి.నారాయణ ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి, కె.శంకర్ జిల్లా కార్యదర్శి, యండి.రబ్బాని పాష ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, కొల్లాపూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేణుమాధవ్ గౌడు, కురుమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి బి.రాజేష్, కోశాధికారి మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భూముల హక్కుదారులకు బ్యాంకు రుణాలివ్వాలి

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్

నవతెలంగాణ-అచ్చంపేట



నాగర్‌కర్నూల్ జిల్లాలో పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అచ్చంపేటలో గిరిజన సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పోడు భూములను సాగు చేసుకుంటున్నా గిరిజన రైతులకు ప్రభుత్వం హక్కు పత్రాలు ఇచ్చారు. పంట రుణాల కోసం గిరిజన రైతులు బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పంట రుణం సహాయం లేకపోవడంతో గిరిజన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, జిల్లాల్లో పోడు భూములను సాగు చేసుకున్న రైతులకు బ్యాంకులు రుణాలు ఇచ్చారని, నాగర్‌కర్నూల్ జిల్లాలో కూడా పంట రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే అనేక జిల్లాల్లో హక్కు పత్రాలు పొందిన ఆదివాసి గిరిజన బిడ్డలకు రుణాలు ఇస్తున్నారు. కానీ నాగర్ కర్నూలు జిల్లాలో ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పోడు భూముల హక్కు పత్రాలు పొందిన ప్రతి రైతుకు బ్యాంకు ద్వారా ఇవ్వాలని కోరారు. జిల్లాల్లో 12వేల ఎకరాలు గిరిజనులు సాగు చేస్తున్నారని, గత ప్రభుత్వం 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం 2వేల మందికి మాత్రమే హక్కు పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పరిపాలన పూర్తయిందని, ఇప్పటికైనా గిరిజనులను ఆదివాసులను గుర్తించి పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. సొంత జిల్లా అయిన నాగర్‌కర్నూల్‌లో నల్లమల్ల ప్రాంతానికి గుర్తించి సమస్యల పరిష్కారం కోసం చొర్వ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ హక్కులు జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేయాలని, విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కే విధంగా ప్రభుత్వము గిరిజనుల పక్షాన సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి న్యాయం చేయాలని కోరారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన గ్రామాలను ఖాళీ చేసి అడవులలో ఉండే మైనింగ్ ఖనిజ సంపాదన కోసం గిరిజనులను నిస్సహాయులుగా చేయడమే ప్రభుత్వం యొక్క ఉద్దేశమనీ ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు వాల్య నాయక్, వ్యా.కా.స. నాయకులు నాగరాజు ఉన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్

నవతెలంగాణ - తెలకపల్లి



ప్రభుత్వ పాఠశాలల్లో కృత్యాధార విధానం ద్వారా ఉపాధ్యాయులంతా తరగతి బోధన చేసి విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిధిలోని రాకొండా గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి గదిలో ఆంగ్ల మాధ్యమంలో ఉపాధ్యాయురాలి బోధన ప్రక్రియను విద్యార్థులతో కలిసి పరిశీలించారు. రాకొండ గ్రామంలోని కేజీబీవీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉపాధ్యాయుల కృషివల్లే ప్రభుత్వ పాఠశాలలలో విద్య బలోపేతం అవుతుందని, ఆత్మసాక్షిగా, పట్టుదలతో పనిచేస్తే పాఠశాలస్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయేతరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేకమంది ఉన్నతమైన స్థానాలు అధిరోహించారని, ప్రస్తుతం ఉన్న స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు, అలాగే విద్యార్థుల గొప్పతనాన్ని ప్రదర్శనలని, విద్యార్థుల ఫలితాలు అందరికి



తెలిసేలా ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసేలాగా చేయాలన్నారు. రానున్న పదో తరగతి ఫలితాల్లో నాగర్‌కర్నూల్ జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానాల్లో మెరుగుపరిచేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల వారాంతపు టెస్టులు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బోధన చేయాలని, ఉపాధ్యాయుల హాజరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సెలవుపై వెళ్తున్న ఉపాధ్యాయుడు ముందస్తుగా సెలవులను మంజూరు చేయించుకోవాలని, తరగతి గదిలో జరిగే బోధన విధానాన్ని విద్యార్థులు చేసే కృత్యాలను తల్లిదండ్రులకు వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపించాలన్నారు. ప్రతి మూడో శనివారం జరిగే పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పిల్లల యాక్టివిటీస్‌ని తెలియజేయాలని సూచించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని, సమయాన్ని వృధా చేయకుండా విద్యపై దృష్టి సారించి, ఉత్తమ ఫలితాలు పొందాలని విద్యార్థులకు సూచించారు. డీఈఓ వెంట నాగర్‌కర్నూలు జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి, తెలకపల్లి ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

- అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి



నవతెలంగాణ-తెలకపల్లి

నర్సరీల నిర్వహణ మొక్కల పెంపకం సమర్థవంతంగా నిర్వహించాలని నాగర్‌కర్నూలు జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి అన్నారు.శనివారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని వన నర్సరీని సందర్శించి మొక్కల జరమినేషన్, రైతుల వ్యక్తి గత పనులు, క్యాటిల్ షెడ్, రైతుల పొలాలలో నాటిన పండ్ల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో షెల్ఫ్ అఫ్ పనులు ఎస్టిమేషన్స్ వేసుకొని 200శాతం ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో మల్లేష్, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆ గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వెల్దండ ఏఈ సూర్య నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్దండ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమత్తు పనుల కారణంగా ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.త

నక్కలపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆదేశాల మేరకు అలాగే మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సూచనల మేరకు నక్కలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారిని ఎంచుకొని యాప్‌లో డౌన్‌లోడ్ చేయించారు. నక్కలపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ మాట్లాడుతూ మొన్న జరిగిన కొల్లాపూర్ అసెంబ్లీ ఎలక్షన్‌లో జూపల్లి కృష్ణారావుకి, నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎలక్షన్‌లో డాక్టర్ మల్లు రవికి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ నాయకత్వన పెద్దకొత్తపల్లి మండలం లో అత్యధిక మెజారిటీ గ్రామ ప్రజలు ఇచ్చి గెలుపు లో భాగస్వామ్యం అయ్యారని, దీని దృష్టిలో పెట్టుకు ని నక్కలపల్లి గ్రామానికి రాబోయే ఇండ్ల సెలక్షన్‌లో నక్కలపల్లి గ్రామానికి అత్యధిక ఇండ్లు కేటాయించి గ్రామాన్ని ఆదుకో వాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ నరేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మేకల మల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొట్టే శేఖర్, కొత్త రవీందర్ రెడ్డి, కుమార్, యశోద, కాళ్ళ రేణుక, మాజీ వార్డ్ మెంబెర్స్ మొట్టే కూరమయ్య, మొట్టే సుధాకర్, భాస్కర్, బొల్లె ఈశ్వరయ్య, కాళ్ళ స్వాములు, దస్తగిరి, బండి సుబ్బ య్య, కుర్మయ్య చింతకుంట రాజు, వెంకటస్వామి, మహేష్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

డప్పు కళాకారుల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని పూల మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండల డప్పు కళాకారుల సమావేశాన్ని అల్వాల సుల్తాన్ మాదిగ, జిల్లా కోశాధికారి రాములు సెర్వో, గౌరవ అధ్యక్షులు నరసింహ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన డప్పు కళాకారుల ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 3న జరిగే 'లక్ష డప్పులు, వేయి గొంతుకలు' ప్రదర్శనలో భాగంగా అలాగే ఏబీసీడీ వర్గీకరణ కోసం జరిగే ప్రదర్శనకు మండలంలోని డబ్బు కళాకారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. మండల డప్పు కళాకారుల కమిటీ అధ్యక్షులుగా అధ్యక్షులు పరుష రాముడు మాదిగ, ప్రధాన కార్యదర్శి కదిరే పాడు నరసింహ, కోశాధికారి కొత్తపేట శేఖర్ మాదిగ, ఉపాధ్యక్షులు కుందేటి శ్రీనివాసులు, బొల్లె స్వామి, కల్మూరి బాలస్వామి, ప్రచార కార్యదర్శులు బండి రమేష్, అంజనేయులు, ఎల్లాస్వామి, సహాయ కార్యదర్శులు నరసింహా మాదిగ, సౌట జాముడు మాదిగ, గౌరవ సలహాదారులుగా అద్దాత రాజమౌళి, కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, గడ్డం మల్లికార్జున్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల డప్పు కళాకారులు పాల్గొన్నారు.

దుందుభీ ఇసుకపై.. ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు

- ఇసుక అమ్మిన చరిత్ర నీది.. ఆపిన చరిత్ర నాది
- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహ్మ రావు

నవతెలంగాణ-ఉప్పునుంతల



రవిందర్‌రావు అనే వ్యక్తి నాపై లేని పోని ఆరోపణలు చేసి శనివారం పలు దినపత్రికలో ప్రచురితమైన ఇసుక అక్రమ రవాణాపై వచ్చిన కథనానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహ్మారావు స్పందించి ఒక ప్రకటనలో ఖండించారు. ప్రక్కల పొలమున్న ఒక వ్యక్తి వ్యవసాయ మోటార్ వాగులో కూరుకపోతే ఇసుకను తీసి మోటారు తీసుకున్న ఫోటోను పెట్టి కాంగ్రెస్ నాయకులని పరోక్షంగా నాపై నిందలు వేసిన ప్రజలు నమ్మరని. నేను గత సంవత్సరాలుగా ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం చేశానని చాలాసార్లు న్యాయస్థానాలను ఆశ్రయించి, అధికారులకు ఫిర్యాదు చేసి ఇసుక అక్రమ రవాణాను ఆపిన చరిత్ర నాది, పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో గుడి పేరు, బడి పేరు ప్రభుత్వ పథకాల పేరుతో కోట్ల రూపాయల ఇసుక అమ్మిన చరిత్ర నీది అన్నారు.

గొల్ల వాగు కల్వర్టుకు కొట్టిన ఇసుక అమ్ముకొని డస్టు పోసి రోడ్డు వేసిన సంవత్సరానికి కంకర తేలి రోడ్డు అధ్వానంగా తయారయిందని అన్నారు. ఒక ట్రాక్టర్ యజమానులు ఎవరైన నాకు ఒక్క రూపాయి ఇచ్చిన ముక్కు నేలకు రాస్తా. నీవు నెలకు 51 ట్రాక్టర్లకు రూ.15వేలు వసూలు చేసినది నిజం కాదా అని విమర్శించారు. గ్రామంలో ఎవరిని అడిగినా గ్రామానికి పిలిచి ప్రజల ముందల విచారిస్తే ఎవరు ఇసుక అమ్మారన్నది తెలుస్తుందన్నారు. మండల ప్రజలు నిజానిజాలను గమనించాలని పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు. కావున మండల జలకు నిజాన్ని గమనించాలని పత్రికా ముఖంగా నర్సింహ్మా రావు విజ్ఞప్తి చేశారు.

ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలి

- ఇంచార్జ్ ఏపీఎం సంతోష్

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన, 60 సంవత్సరాల లోపు మహిళలను తప్పనిసరిగా స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని ఇంచార్జ్ ఏపీఎం సంతోష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల వివోఏ లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఏపీఎం సంతోష్ మాట్లాడుతూ..

అన్ని గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన, 60 సంవత్సరాల లోపల వయసు గల మహిళలందరు స్వయం సహాయక సంఘాల లో చేర్పు ప్రణాళిక క్షేత్రస్థాయిలో నిర్వహించాలని సూచించారు. మహిళా సంఘాలను బలోపేతం చేయుటకు తీసుకోవలసిన చర్యల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. సమావేశంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఏపీఎం సంతోష్, సునీల్ రెడ్డి, బాలచంద్రయ్య, అన్ని గ్రామాల వివోఏలు, మహిళా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ కార్యాలయ ముట్టడికి బయలుదేరిన జీపీ కార్మికులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి, ధర్నాకు గ్రామపంచాయతీ కార్మికులు శనివారం బయలుదేరారు. బయలుదేరిన వారిలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి, ఉపాధ్యక్షుడు సిద్దయ్య, గ్రామపంచాయతీ కార్మికులు గౌరమ్మ, ఎల్లమ్మ, చంద్రకళ, జ్యోతి, రవీందర్, మల్లయ్య, బాలమ్మ, షమీనా బేగం, రవీందర్, రవి, వెంకటయ్య, చిన్న బాలమ్మ,పెద్ద బాలమ్మ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఊరుకొండ

మండలం రాచాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కాల్యతాండకు చెందిన పత్లావత్ పిర్యా నాయక్(45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రాచాలపల్లి శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తనవంతు సహాయంగా రూ.5వేలు మృతుని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, నరేష్, నరసింహ, మల్లేష్, రాజు, మాందయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాస్టర్ అర్జున్‌కు సన్మానం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని నగరగడ్డకు చెందిన మాస్టర్ అర్జున్ మురళిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. 68వ ఆల్ ఇండియా నేషనల్ స్కూల్ గేమ్స్ 2024-25 క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించిన అర్జున్ మురళిని అభినందించారు. జీవితంలో క్రీడలలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
ఆదివారం | డిసెంబర్ 29, 2024 | www.navatelangana.com

జీపీ కార్మికుల కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి



నవతెలంగాణ-నారాయణపేట

గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చెయ్యాలని, టోకెన్ సమ్మెలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి గ్రామపంచాయతీ కార్మికులు సీఐటీయూ, టీయూసీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ పార్క్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి నరసింహ హాజరై మాట్లాడుతూ కనీస వేతనం ఉద్యోగ కార్మికులకు 18 వేల రూపాయలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, జీవో నెంబర్ 51 సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలుగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో మంచినీటి సౌకర్యాన్ని అందించడంలో గ్రామాలను వెలుగులో ఉంచడంలో గ్రామపంచాయతీ కార్మికుల కృషి ఎనలేనిదని, ఇట్లాంటి గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ దోపిడి చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికలలో హామీలు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీటమెక్కి సంవత్సరం గడుస్తున్నప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు 27, 28 తేదిలలో రెండు రోజులపాటు టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మె తోనైన ప్రభుత్వం దిగివస్తే పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. లేనిపక్షంలో జనవరి 4 నుంచి ఈ రాష్ట్రంలో ఉన్న 50 వేల మంది పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ అమరేందర్ కృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, కోటకొండ గ్రామ మాజీ సర్పంచ్ జయలక్ష్మి మద్దతు తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించేందుకు ముందుకు రావాలని కోరారు.

నేటి నుంచి 48గంటలు నీటి సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-ఊట్కూర్/ నారాయణపేట

నేటి సాయంత్రం 6గంటల నుంచి ఈ నెల 31 తేది సాయంత్రం 6గంటల వరకు మిషన్ భగీరథ నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వహక అభినంద మిషన్ భగీరథ గేట్ డివిజన్ అధికారి పుట్ట వెంకటరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరికల్ నుంచి నారాయణపేట వెళ్లి దారిలో పెట్రోల్ బంక్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ రెండు ప్రదేశాలలో లీకేజీ అవుతున్నదునా లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈ పనులు పూర్తి కావడం కోసం దాదాపు 48గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుందన్నారు. దీనివలన మన్యం కొండ నీటి శుద్ధి కేంద్రం నుంచి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట మక్తల్, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, ధన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్ నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు 2 మున్సిపాలిటీలు నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. వీటిగ్గానూ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఆదిత్య పరాశ్రీ స్వామికు డాక్టరేట్



నవతెలంగాణ-ఊట్కూర్

ఆధ్యాత్మిక విశేషతను గుర్తించి ఆదిత్య పరా శ్రీ స్వామికి తమిళనాడు హోసూరులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వాళ్ళు గురువుకి డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ధర్మం పట్ల తాను చేయాల్సిన కార్యక్రమాలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పుకొచ్చారు.అనంతరం యూనివర్సిటీ సంస్థ వారు మాట్లాడుతూ ధర్మం పట్ల గురువు కృషి శ్రమ ఆలోచన తీరును కొనియాడారు. ఇలాగే అనేక కార్యక్రమాలు చేస్తూ ఇంకా అత్యుత్తమ బహుమతులు పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. గురువుకు డాక్టరేట్ ఇవ్వడం పట్ల అంబాత్రాయ క్షేత్ర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్త బృందం ఆనందం వ్యక్తం చేశారు.

• డాక్టరేట్ అవార్డు పొందడం పట్ల హర్షం..

మండల పరిధిలోని బిజ్వార్ అంబాత్రేయ క్షేత్ర పీఠాధిపతులు ఆదిత్య పరా శ్రీ స్వామీజీకి శనివారం ఆసియా ఇంటర్ నేషనల్ రీసెర్చ్ అకాడమీ ద్వారా తమిళనాడు రాష్ట్రంలోని హోసూరులో డాక్టరేట్ అవార్డు పొందడం పట్ల సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్, ధర్మ జాగరణ సమితి జిల్లా నాయకులు డి.కృష్ణయ్య, అంజనేయులు గౌడ్, పీఆర్టీయూ నాయకులు రఘువీర్ శనివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆదిత్య పరాశ్రీ స్వామీజీ పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడుతూ దేశభక్తి, దైవభక్తిపై ప్రజలను చైతన్యం చేస్తూ ఆధ్యాత్మిక భావాలు పెంపొందిస్తున్నారని వారు పేర్కొన్నారు. డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ అవార్డు పొందడం బిజ్వార్ గ్రామానికే గర్వకారణమని ఇకముందు కూడా హిందూ ధార్మిక కార్యక్రమాలను దేశ, విదేశాలలో వ్యాపింపజేసి మరిన్ని జాతీయస్థాయి అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆన్‌లైన్ విధానం

• ఎంపీడీవో జయరాం నాయక్, ఈఈ నర్సింహా



నవతెలంగాణ-నవాబ్ పేట

ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్ధిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని మండల కేంద్రంలో లబ్దిదారుల ఇళ్ల స్థలాలను శనివారం ఎంపీడీవో జయరాం నాయక్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ నర్సింహులు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన సర్వే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల అంచనాలతో నిర్మాణం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి నరేష్, కారోబార్ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి ప్రశ్నించినందుకు టీటీడీ బోర్డ్ దిగివచ్చింది

• మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్



నవతెలంగాణ-మక్తల్

తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల, ఉన్నంత అధికారుల సిఫారస్ లేఖలను టీటీడీ బోర్డు కమిటీ పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించినందుకే ఏపీ ప్రభుత్వం దిగి వచ్చిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ తెలిపారు. గత ప్రభుత్వాలు తెలంగాణ ప్రజాప్రతినిధులు సిఫారసు లేఖలను గౌరవించే సంప్రదాయం ఉండేదన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తెలంగాణ ప్రజాప్రతినిధుల, ఉన్నంత అధికారుల సిఫార్సులేఖలను తిరస్కరించడం బాధించిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తిరుమల తిరుపతి దేవస్థానం ఆవరణంలోనే ప్రశ్నించిన విషయం అందరికి తెలిసినదేనన్నారు.

దాని వల్లనే ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించిందని చెప్పారు. ప్రజా ఉద్యమాల ద్వారా పుట్టుకొచ్చిన ప్రజా నాయకుడు ప్రజలకు ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ ఉంటారనే దానికి చక్కటి ఉదాహరణ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గొంతుకని ఆయన తెలిపారు. ఇప్పటికైనా టీటీడీ బోర్డు ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను వారానికి రెండు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఆయన హర్షం చేశారు.

ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కు ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాము ను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అంతకుముందు ఈవీఎం గోదామును అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు తెరవగా ఈవీఎం గోదాముకు వచ్చిన కలెక్టర్ గోదాంలో గల బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్, వీ వీ ప్యాట్స్ బాక్సులను పరిశీలించారు. గోదాంలో సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా ? లేదా అని, అగ్ని ప్రమాద నివారణ యంత్రాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొత్తం 13 కెమెరాల నిఘాలో గోదాం ఉందని, ఫైర్ సేఫ్టీ కూడా ఉందని ఆర్డీవో రామచంద్ర నాయక్ కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవో, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలోనే అధికారులు మళ్లీ ఈవీఎం గోదాముకు తాళం వేసి సీజ్ చేశారు.

సకాలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-ఊట్కూర్

సకాలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలిని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు శనివారం మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో ఇంద్రమ్మ ఇళ్ల సర్వేను ఆమె పరిశీలించారు దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమబద్ధతితో పనిచేయాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారి సొంతింటి కలను నిజం చేసేందుకు గాను చేపట్టిన ఈ సర్వేను సజావుగా నిర్వహించాలని సూచించారు నిర్దేశిత సమయంలోగా ఈ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్ ఎం పీ ఓ తోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్ల సర్వే సర్వేర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

అర్ధరాత్రి వేళ తాళాలేసిన ఇండ్లే టార్గెట్

• డీఎస్పీ ఎన్.లింగయ్య



నవతెలంగాణ-నారాయణపేట/ మరికల్

నారాయణపేట జిల్లా పరిధిలో అర్ధరాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని డీఎస్పీ ఎన్.లింగయ్య శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కాన్ఫరెన్స్ హాలులో పోలీసులతో కలిసి నేరస్థునికి సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో గత కొంతకాలంగా మరికల్, నారాయణపేట, దామరగిద్ద, నారాయణపేట మండల పరిధిలోని గ్రామాలలో, మక్తల్, కోస్గి తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన నిందితుని వివరాలు చాపలి భాస్కర్ తండ్రి మహదేవ్, వయస్సు(35) ముదిరాజ్, వృత్తి కూలీ, గ్రామం ఉట్కూర్, నారాయణపేట జిల్లా, ప్రస్తుతం చంపాపేట, హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. నిందితుని వద్ద నుంచి 248 గ్రాముల బంగారం దాని విలువ దాదాపు రూ.19లక్షల 40వేల, వెండి 1,400 గ్రాములు దాని విలువ దాదాపు రూ.లక్షా 50వేలు, ఒక ఐరన్ రాడ్, ఒక క్యారీ బ్యాగ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతడు గతంలో జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. తన గొంతును తానే కోసుకునే ప్రయత్నం గతంలో చేసినాడని పోలీసులు వివరించారు. తాళాలు వేసిన ఇళ్ళని రాత్రి సమయాలలో దొంగతనానికి టార్గెట్‌గా చేసేవాడని తెలిపారు. మహబూబ్‌నగర్ జైల్లో ఉండగా వైద్యం నిమిత్తం ఇతని పోలీస్ ఎస్కార్ట్ మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రికి తీసుకెళ్లగా ఇతను మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రి నుంచి 2018 ఆగస్టు 10వ తారీఖున పోలీస్ ఎస్కార్ట్ నుంచి తప్పించుకున్నాడు. ఆ తర్వాత కొంతకాలం బెంగళూరులో ఉండి తిరిగి హైదరాబాద్‌కు వచ్చి అక్కడ కాటేదాన్ ఏరియాలో కొంతకాలం కూలీ పని చేసి అక్కడి నుంచి హైదరాబాదులోని చంపాపేట్ ఏరియాలో గల సరస్వతి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ప్రస్తుతం అక్కడే నివసిస్తున్నాడు. అతను తన ఖర్చులకి డబ్బులు సరిపోకపోవడంతో తిరిగి గత రెండు సంవత్సరాలుగా దొంగతనాలు చేయడం మొదలుపెట్టి నారాయణపేట, మరికల్, మక్తల్, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, బొమ్రాస్పేట్, పరిగి ఏరియాలలో చాలా దొంగతనాలకు పాల్పడినాడు. అదే క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున మరికల్‌లో దొంగతనం చేయడానికి రాగా వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే పట్టుకొని విచారించగా ఇతను నారాయణపేట, మరికల్, మక్తల్, కోస్గికి సంబంధించిన దాదాపు 13 కేసులు రాత్రిపూట ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేయడం జరిగిందని, అట్టి దొంగతనాలకు సంబంధించి నిందితుని వద్ద నుంచి మొత్తం సుమారు 284 గ్రాముల బంగారం, 1400 గ్రాముల వెండి, అతని దొంగతనం చేయడానికి ఉపయోగించే ఒక ఐరన్ రాడ్ అతని బ్యాగును స్వాధీనం చేసుకొని నేరస్తుని రిమాండ్‌కు తరలించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఈ కేసులు చేదించడంలో బాగా పని చేసిన మరికల్ సీఐ కే.రాజేందర్ రెడ్డి, నారాయణపేట సీఐ శివ శంకర్, మరికల్ ఎస్సై రాములు, నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు, మరికల్, నారాయణపేట క్రైమ్ సిబ్బంది అయిన ఎస్.రవీందర్ నాథ్, తిరుపతి రెడ్డి, లింగమూర్తి, అంజనేయులు, రాములును డీఎస్పీ అభినందించి క్యాష్ రివార్డ్ అందించారు.



పదిలో మంచిగా ఉత్తీర్ణీత తీసుకురావాలి

• జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

నవతెలంగాణ-ఊట్కూర్

పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం మంచిగా తీసుకురావాలని నారాయణపేట జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. శనివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పదో తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతపై చర్చిచి, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధనలు చేయాలని, సకాలంలో సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వహణను తనిఖీ చేశారు. డీఈవోతో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో కావాల్సిన జీహెచ్ఎం, తెలుగు పీఈటీ పోస్టులను రీషనలైజేషన్ ప్రక్రియలో పాఠశాలకు కేటాయించాలని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వీటికి డీఈఓ సనుకులంగా స్పందించారని ఉపాధ్యాయుల బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మధ్యాహ్న భోజన ఇన్చార్జి యాదయ్య శెట్టి, మండల ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల బృందం కిషోర్ కుమార్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు మహేష్, రమేష్, గోపాల్, నాగరాజ్, గజలప్ప, శేఖర్, నరేష్, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికుల పట్ల వివక్ష తగదు

• టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్



నవతెలంగాణ-మక్తల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఈ నెల 27, 28 తేదీల్లో రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మెలో భాగంగా శనివారం మక్తల్ ఎంపీడీవో కార్యాలయం ముందు టెంట్ ధర్నా చేపట్టడం జరిగింది. ధర్నా అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆజాద్‌నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్, ఏఈకేపీఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.భాస్కర్ మాట్లాడుతూ 2016 సంవత్సరంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఆ తీర్పును వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారుచౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం రూ.16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం రూ. 9,500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ వేతనాలు కూడా ప్రతినెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారన్నారు. దీనివల్ల కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. మల్టీపర్పస్ విధానం పేరుతో అనుభవం లేని పనులు చేయించడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద 5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గ్రామపంచాయతీ పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, జిల్లా నాయకులు నరేష్, కళ్యాణం రాజు, సుశాంత్, వెంకటయ్య, రాంచంద్రం, నర్సిములు గౌడ్, చంద్రప్ప, నరసింహులు, లక్ష్మమ్మ, సాయప్ప , లక్ష్మయ్య, నర్సింలు, మల్లేష్, అంజి, మహేష్, హనుమంతు తదితరులున్నారు.






భూమి లేని పేదలకు రూ.12 వేలు ఇవ్వాలి

• ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-నారాయణపేట

గ్రామ సభల ద్వారా భూమి లేని నిరుపేదల లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకుల డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, గ్రామ సభలు ఏర్పాటు చేసి భూమి లేని పేదలను గుర్తించి వారికి సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశాలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రాం, ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి కాశప్ప ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన నిరుపేదలకు రూ.12వేలు అమలు చేయలేదన్నారు. ఈ రెండు మూడు రోజుల్లో ఇస్తామని చెప్పిన ప్రభుత్వం లబ్ధిదారులను ఏ రకంగా గుర్తించారో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామి పథకంలో 100 రోజులు నిండిన కూలీలకు ఈ స్కీమ్ వర్తింప చేస్తామని ప్రభుత్వం అనడం సరైంది కాదన్నారు. తక్షణమే వ్యవసా కార్మిక సంఘాల్లో ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని గ్రామాలను అఖిలపక్షం ఏర్పాటు చేసి గ్రామ సభల ద్వారా భూమి లేని పేదలను గుర్తించి ఆ తర్వాత అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు లేని వారు చాలామంది ఉన్నారని గత పది సంవత్సరాల నుంచి కొత్తగా ఏ ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వలేదని అన్నారు. కుటుంబాలు విడిపోయి ఒంటరిగా నివసిస్తున్న వారికి భూమి లేదన్నారు. అలాంటి వాళ్ళని గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే ఉపాధి పథకంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా ఉపాధి కూలీ రోజుకు ఆరు వందలు ఇవ్వాలని పని దినాలు 200 రోజులకు పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు కూలీలకు రూ.12 వేలు ఇవ్వలేదని గత సంవత్సరం డబ్బులతో పాటు ఇప్పుడు ఇచ్చే 6 వేల రూపాయలు కలిపి మొత్తం 18 వేల రూపాయలు కూలీల అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే గ్రామసభలు ఏర్పాటు చేసి సంక్రాంతిలోపు కూలీల అకౌంట్‌లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య, రైతు సంఘం ఉపాధ్యక్షులు సాయిలు, మహేష్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు అశోక్, ఆరీఫ్, వెంకటప్ప, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

రాజ్ కుమార్ రెడ్డికు డాక్టరేట్



నవతెలంగాణ-ధన్వడ

ఆపదలో ఉన్న పేదవారికి అభయ హస్తాన్ని అందిస్తూ పేదల గుండెల్లో గుడి కట్టుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు డాక్టరేట్‌ను శనివారం తమిళనాడులోని హోసూర్‌లో అందజేశారు. డాక్టరేట్‌ను అందుకున్న కె.రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతున్న వారికి చేయూతనందిస్తూ, విద్య ఉద్యోగ, ఉపాధి రంగాల్లో యువతను ప్రోత్సహిస్తూ విశేష సేవలు అందిస్తున్నామని తెలిపారు. తాము చేస్తున్న సేవలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు డాక్టరేట్‌ను అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ డాక్టరేట్‌తో తనపై మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టడంలో తనకు ప్రోత్సహించిన ఫౌండేషన్ సభ్యులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు రాజ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివ, మహేష్ పాల్గొన్నారు.

'మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి'



నవతెలంగాణ-జడ్చర్ల

జడ్చర్ల మున్సిపల్ కార్మికుల సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలి. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి. 2012 నుంచి 2014 వరకు కార్మికుల వేత నాలు కటింగ్ చేసిన ఈపీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు వారి వ్యక్తిగత అకౌంట్‌లో జమ చేయాలి. అన్ని మున్సిపల్ కార్మికులకు ప్రతినెల ఒకటో తారీకు వేతనాలు అకౌంట్‌లో జమ చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి మెమొరండం ఇవ్వడం జరిగింది. సమస్యలు చూసిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మహేష్ ఉపాధ్యక్షుడు కేశవులు ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.కృష్ణ అరుణ్ కుమార్, సాగర్, రమేష్, ఆంజనేయులు, దేవమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి



నవతెలంగాణ - మల్దకల్

మండలం కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతికి వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ రైతులకు వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

గట్టు చెరువు నీటిని వదిలిన రైతులు



నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రంలో గట్టు చెరువు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి ఆదేశాల మేరకు కృష్ణమ్మ తల్లికి పూజలు నిర్వహించి పీఏసీఎస్ చైర్మన్ కామా వెంకటేశ్వర్లు నీటిని వదిలారు. ప్రజా ప్రతి నిధులు మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమొహన్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నారని వారన్నారు. రైతులు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్, రామకృష్ణా రెడ్డి అలిబెంచి రాజప్ప, జి.బజారి, హనుమంత్ రెడ్డి, రంగస్వామి, లక్ష్మన్న, బొజ్జన్న, లబ్బన్న భీమేష్, తుమ్ తిమ్మప్ప, గుమ్మడికాయ లక్ష్మన్న, పిల్లి తిమ్మయ్య, తంగడగడ్డ శీను, ఏఈ మల్లికార్జున్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

104 ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని 104 ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం)జిల్లా అధ్యక్షుడు బీచుపల్లి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న 104 ఉద్యోగులకు 2024 అక్టోబర్ వరకు ఆరు నెలల వేతనాలు ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించ లేదని అన్నారు. వేతనాల బకాయిలపై గత కొన్ని నెలలుగా చేసిన ఆందోళన ఫలితంగా డిసెంబర్ 4వ తేదీన జీవో ఆర్టీ నెంబర్ 706 విడుదల చేస్తూ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని అన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన, ఇప్పటివరకు 104 ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అన్ని రకాల ఆరోగ్య సదుపాయాలు అందిస్తున్నప్పటికీ 104 ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఆరు నెలల నుంచి వేతనాలు అందకపోతే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. తాము పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మమ్మల్ని గుర్తించకుండా వేతనాల ఇవ్వకుండా వేధించడం సరైనది కాదన్నారు. వేతనాలు లేక తాము ఇబ్బంది పడుతుంటే అధికార యంత్రాంగం అదనపు పని బారాలు మోపుతూ, ఈరోజూ, రేపు అంటూ కాలయాపన చేస్తూ వేతనాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 104 ఉద్యోగులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో ఉన్న కాలేజీలో ఇన్స్టిట్యూట్‌లోకి సర్దుబాటు చేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇప్పటివరకు అందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయలేదని, దీనివల్ల ఉద్యోగ భద్రత లేక తాము తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎంఈ పరిధిలోని కాలేజీలో ఆస్పత్రులలో సొంత జిల్లాల పరిధిలోకి 104 ఉద్యోగులందరినీ బదిలీ చేయాల్సిందిగా గతంలో పోరాటం చేయగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, కానీ ఆ దిశగా ఇప్పటీ వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఒకవైపు చేసిన పనికి వేతనాలు అందక, మరొకవైపు ఉద్యోగ భద్రత లేక 104 ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 12 కోట్ల 56 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, 104 ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి అతిక్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి చందు, సహాయ కార్యదర్శిలు నాగన్న, శేఖర్, నరసింహ, చాంద్ భాషా, బాలచంద్రుడు, రవి, ఆంజనేయులు, నారాయణ, శ్రీహరి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు

బడీడు పిల్లలు బడిలో చేర్పించాలి

- ఎంఈఓ నల్లారెడ్డి



నవతెలంగాణ-గట్టు

మండల స్థాయి బాలల హక్కుల పరిరక్షణ వేదిక శిక్షణ కన్వీనర్ నరేష్ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. ఈ సమావేశంలో 27 గ్రామాల కన్వీనర్లు కోకన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గట్టు మండలం విద్యాశాఖ అధికారి నల్లారెడ్డి హాజరైనారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలందరినీ బడికి పంపించడంలో తల్లిదండ్రులను మోటివేషన్ చేయడంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ బాలల హక్కుల పరిరక్షణ శిక్షణలో తరగతి వారీగా పిల్లలకు పడసల పంపాలా నాయన అన్నారు. అంతే కాకుండా 18 సంవత్సరాల బాలికలకు 20 సంవత్సరాలు బాలురు ఆరోగ్యాలు కూడా బాగుంటాయని తెలియజేశారు. బిడ్డలు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. పిల్లలకు పెళ్లిళ్లు చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న బండ్ల రాజశేఖర్ రెడ్డి..



నవతెలంగాణ -మల్దకల్

మండల కేంద్రంలో ఉన్న శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని సీడ్ ఆర్గనైజర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ్ల రాజశేఖర్ రెడ్డి కుటుంబం దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బండ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏట నేను స్వామివారిని దర్శించుకుంటానని, భక్తుల కోరికలు తీర్చేవాడు ఈ స్వామి అని భక్తులందరూ చల్లగా ఉండాలని కోరుకున్నానని తెలియజేశారు. అలాగే వీరి వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కిందిభాయ్ ఆంజనేయులు, పరుశురాముడు, ఎలుక తిమ్మప్ప, నరసింహులు, జైపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల పరిశీలన



నవతెలంగాణ-ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలో శనివారం మండల విద్యాధికారి రవీంద్రబాబు ధరూర్ కస్తూర్బిపాఠశాలలో మధ్యాహ్నం భోజనం విద్య ఇతర అంశాలపై పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రిన్సిపాల్‌ది. అదేవిధంగా మధ్యాహ్నం భోజనంపై కూడా భోజనం ఎలా ఉందో టెస్టింగ్ చేసి వారు భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యోగేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.

యాసంగి పంటలలో సస్యరక్షణ చర్యలు

నవతెలంగాణ -మల్దకల్

మండల పరిధిలోని బీజ్వర్ వ్యవసాయ క్లస్టర్ గ్రామాల గ్రామాలైన బీజవరం, దాశరదొడ్డి, ఉలిగేపల్లి తదితర గ్రామాలను క్షేత్రస్థాయిలో సందర్శించి యాసంగి సీజన్‌లో సాగు అయిన వివిధ పంటలను వరి, మొక్కజొన్న వేరుశనగ, అలసంద పంటలను పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగినది. రైతులు ముఖ్యంగా వరి నాటు వేసిన వారం రోజులపాటు పొలంలో నీళ్లను ఒక ఇంచు మందంలో మాత్రమే పెట్టాలి. ఎక్కువ నీళ్ల పెట్టడం వల్ల పిలుకలు రావడం ఆలస్యం అవుతుంది. అదేవిధంగా మొక్కజొన్న పంటలో అక్కడక్కడ కత్తెర పురుగు ఆశించినట్టు గమనించడం జరిగింది. రైతులు దీని నివారణకు గాను పంట 20 రోజుల్లోపు దశలో ఉన్నట్లయితే ప్రొపినోపాస్ 2 ఎంఎల్ ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి పంటదశ 40 రోజులు దశలు ఉన్నప్పుడు ఒక ఎకరానికి 120 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా నోవా న్యూరాన్ 400 మిల్లీలీటర్లు ఒక ఎకరానికి రెండు వందల లీటర్ల నీటిలో కలిపి మొక్క మొదలలో, సుడిలలో పడేవిధంగా పిచికారి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో రైతులు రాముడు, రంగారెడ్డి, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.



అందరికీ అందుబాటులో కోర్టు సముదాయన్ని ఏర్పాటు చేయాలి

-జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని న్యాయవాదులు చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా బీఆర్ఎస్వీ విభాగం నాయకులు మాజ్, మాధవ్, మత్తాలి, కురువ వీరేష్, పూడూరు వీరేష్, దివాకర్, ఆయుష్, కార్తీక్, సాయి చందు, రామాంజనేయులు, నరేంద్ర, విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున దీక్షలో కూర్చొని నిరసన తెలపారు. ఈ సందర్భంగా జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ జిల్లా కోర్టుకు పూడురు శివారు స్థలాన్ని కేటాయిస్తు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గద్వాల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. అందరికీ అనుకూలమైనటువంటి స్థలం బీజేపీ క్యాంపులోనే ఉంది. అన్ని సౌకర్యాలు దృష్ట బీజేపీ క్యాంపులోనీ స్థలం అన్వైనది. అందరు కూడా ఆమోదయోగమైనది. కొంతమంది కుట్ర దారులు కుట్రపూరితంగా ఆలోచన చేస్తూ పట్టణానికి 12కిలోమీటర్ల దూరంలో గుట్టల్లో నిర్మించడానికి తలపెట్టడం శోచనీయమన్నారు. న్యాయవాదులకు గాని కక్షిదారులకు గాను ప్రజలకు గాను చాలా ఇబ్బంది కరమ. అదేవిధంగా బీజేపీ క్యాంపులో అయితే అన్ని సముదాయాలు కూడా ఒక చోట ఉండటం వల్ల అందరూ కూడా అనుకూలంగా ఉంటుందని అన్నారు. తక్షణమే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని జిల్లా నాయకులు స్వార్థాన్ని విడనాడి ప్రజలకు అనుకూలంగా వస్తే ప్రజలు కూడా ఆదరిస్తారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మార్చి బీజేపీ క్యాంప్‌లో నిర్మాణం ను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆనాడు కేసీఆర్ ప్రజలకు అనుకూలంగా ఉండడం కోసమే ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌ని ఎస్పీ కార్యాలయంను ఒకచోట నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, న్యాయవాదులు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లెందొడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పవన్, సంకపురం తిమ్మారెడ్డి, ప్రజా ఫ్రంటు ప్రభాకరన్, ముని మౌర్య, రఫీ, టవర్ మాగబుల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం తనిఖీ



నవతెలంగాణ - మల్దకల్

మండల పరిధిలోని బిజ్వారం స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి పల్లవి రెడ్డితో కలిసి బీజ్వారం గ్రామంలో 2024 వానకాలం సీజన్ ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో చర్చించి వరినీ కొనుగోలు కేంద్రాలకు వడ్లను తరలించి అమ్ముకోవడం వల్ల ప్రభుత్వం ప్రకటించిన ఒక క్వింటాలుకు 500 రూపాయల బోనస్ పొందే అవకాశం ఉన్నందున రైతులు ఎవరు కూడా వరి పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వారిని అమ్ముకొని బోనస్ పొందాలని సూచించడం జరిగింది. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో తగిన మద్దతు ధర ప్రమాణాకాలు పాటించి అధికారులను సహకరించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఇన్చార్జ్ ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

వరి నారు, మొక్కజొన్న పంటలను పరిశీలన

నవతెలంగాణ-గట్టు

గట్టు మండల పరిధిలోని గొర్లకం దొడ్డ గ్రామంలో రైతుల యొక్క యాసంగి వరి నారు మడులను మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ ముఖ్యంగా వరి నారు మడులలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన జింక్ సమస్యను గుర్తించారు. దీని నివారణకు లీటర్ నీటికి రెండు గ్రాములు జింక్ ద్రావణాన్ని పిచికారి చేయుటకు సూచించారు. వరి నాట్లు నాటే ఐదు రోజుల ముందు వరి నారుమడిలో ఉల్లికూడు, సులి పురుగు, వేరు పురుగు నివారణకు కార్బో ఫిరాన్ 3జి గుళికలను చల్లినట్లయితే ఒక నెల వరకు విషపూరితంగా ఉండి ఎలాంటి రోగాలు బారిన పడకుండా కాపాడుకోవాలని, దానిపై, మొక్కజొన్న పొలాలను కూడా పరిశీలించారు. లద్దె పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాముల లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకొనుటకు రైతులకు సూచించారు.



రాజకీయ ప్రయోజనం కోసమే పుష్ప రాద్ధాంతం

- కాంగ్రెస్ సీనియర్,రాష్ట్ర నాయకులు సతీష్‌మాదిగ
- సీఎంకు పుష్ప వివాదంతో సంబంధం లేదు
- ఎల్‌కేజీ విద్యార్థి లాగా సీఎం ప్రతిరోజు సెక్రెటేరియట్‌కు సీఎం
- చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాజకీయ ప్రయోజనం కోసమే పుష్ప రాద్ధాంతం చేస్తున్నారనికాంగ్రెస్ సీనియర్,రాష్ట్ర నాయకులు సతీష్‌మాదిగ అన్నారు. తెలంగాణలో పుష్ప కథానాయకుడు అల్లు అర్జున్‌కు ఉన్న ప్రజా అభిమానులను తనకు అనుకూలంగా మార్చుకొని రాజకీయ లబ్ధి పొందడానికి పుష్ప సినిమా విడుదల సందర్భంగా జరిగిన ఘటనను వాడుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవని సతీష్‌మాదిగ అన్నారు.ఎల్‌కేజీ విద్యార్థి లాగా నిత్యం సెక్రటేరియట్ వెళ్లి ప్రజల సమస్యల పరిష్కారంలో తలమునకలై ఉన్న సీఎంను ఈ వివాధంలోకి ఎందుకు లాగుతున్నారని ఆయన ప్రశ్నించారు. చట్టం ఎవరికి చుట్టం కాదు అది తన పని తాను చేసుకునేలా మనం సహకరించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఈ ప్రాంత ప్రజల అవసరాలు అన్నీ తెలుసని అన్నారు. తెలంగాణ ఆంధ్రలోనే కాదు ప్రతి రాష్ట్రంలోనూ... సీని హీరోలు ఉన్న విషయం ఈ పుష్ప హీరో ఆయన అనుచరులు మరిచి పోరాదని గుర్తు చేశారు. ఇక్కడ ఆంధ్ర, తెలంగాణ పంచాయితీ ఏమీ లేదన్నారు. పుష్ప సినిమా విడుదల సందర్భంగా హీరో సంధ్య థియోటర్‌కు రావడంతో పోటెత్తిన జనం అభిమానం వల్ల తొక్కిసలాట జరిగితే దానికి అల్లు అర్జున్ బాధ్యత వహించేది లేదా అని ప్రశ్నించారు. థియోటర్‌లోకి అల్లు అర్జున్‌కు అనుమతులు ఉన్నాయా.. తొక్కిసలాటలో చనిపోయిన తర్వాత కూడా హీరో బయటకు రాకపోకడం వంటి అనేక అంశాలు ఇమిడి ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. చనిపోయిన కుటుంభం పట్ల వ్యహరించిన తీరు సరిగ్గా లేదని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.ఒక బస్సు ప్రమాదంలో ఎవరైనా చనిపోతే చట్ట ప్రకారం డ్రైవర్‌ను అరెస్టు చేయారా.. అలాగే అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం 100 శాతం సబబే. ఇందులో సీఎం తప్పేంటి అని ప్రశ్నించారు. ఇందులో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ పబ్బం కోసం వివాదాన్ని పెంచి పోషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ హీరో అయినంత మాత్రాన జైలు, కోర్టుకు సంబంధించిన చట్టాలు ఏమైనా మారుతాయా అని ప్రశ్నించారు. ఈ వివాదం పట్ల రేవంత్‌కి సంబంధం లేదన్నారు.ముఖ్యంగా ఇటువంటి సెన్సిటీవ్ అంశాలు వస్తే సలహాలిచ్చే పరిష్కారం చూయించాల్సిన మాజీ సీఎం కేసీఆర్ సమస్యను జఠిలం చేస్తున్నారని మండిపడ్డారు.ముఖ్యంగా మా సీఎంకు సీనిమా రంగం అంటే అత్యంత గౌరవం ఉందని సీని పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ఆయన దగ్గర అనేక పథకాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో భాగస్వాములయ్యి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

సీఎంకప్‌కు పోటీలకు ధరూర్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నుండ ఎంపికైయ్యారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ అత్యాపాత్య క్రీడలో పాల్గొడానికి ధరూర్ పాఠశాల విద్యార్థులు 27 నుండి 29 వరకు హైదరాబాద్ సరూర్నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి అత్యాపాత్య పోటీలలో పాల్గొనడానికి జోగులాంబ గద్వాల జిల్లా తరపున ధరూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యార్థులను అభినందించిన జిహెచ్ఎం ప్రతాపరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయుడు వి శ్రీనివాసులు విద్యార్థులను అభినందించారు.



ఇరువర్గాల మధ్య ఘర్షణ: ముగ్గురికి గాయాలు



నవతెలంగాణ - మల్దకల్

మండలం పావనంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. వివరాల్లోకెళ్తే తెలుగు పరుశరాముడు రంగన్న, వయస్సు: 36 సంవత్సరములు, కులము: తెలుగు, వృత్తి: వ్యవసాయం పావనముపల్లి గ్రామం మల్దకల్ మండలం. తన అన్న అగు తెలుగు తిమ్మప్ప **తండ్రి** రంగన్న వారి గ్రామానికి చెందిన రాజప్ప అనే వ్యక్తికి కొంత డబ్బు ఇవ్వాల్సి ఉంది. అందాజ మూడు సంవత్సరాల క్రితం ఫిర్యాదుదారుడు అన్న చనిపోవడం జరిగింది. ఈ డబ్బులు విషయంలో రాజప్ప అతని బంధువులు కలిసి అప్పుడప్పుడు పరశురామునితో గొడవపడేవారు. తేదీ 27.12.2024 నాడు రాత్రి అందాజ 08.30గంటల సమయంలో ఫిర్యాదుదారుడు అతని భార్య పుణ్యవతి వాళ్ళ అమ్మ, సరోజమ్మ వారి వదిన సరస్వతి అతని అన్న కొడుకు రాఘవేంద్ర అందరూ వాళ్ళ ఇంటి దగ్గర ఉండగా వారి గ్రామానికి చెందిన బీసన్న, రాజప్ప, ఆంజనేయులు, శివకృష్ణ వారి భార్యలు అయిన రేణమ్మ, జయలక్ష్మి, మహేశ్వరులు అందరు కలిసి పరశురాముని కుటుంబాన్ని చంపాలనే ఉద్దేశంతో అతని ఇంటి దగ్గరకు కట్టెలతో వచ్చి బీసన్న, రాజప్పలు కలిసి పరశురామున్ని కట్టెలతో తలపైన కొట్టగా అతనికి తలపైన రక్త గాయం అయింది. అప్పుడు అక్కడే ఉన్న అతని అమ్మ, అతని భార్య, అతని వదిన అతని అన్న కొడుకు విడిపించడానికి తెలిపిన నేరస్తులు కట్టలతో రాళ్లతో వారిని కూడా



కొత్తగా మూగ, వాపు గాయాలు కాగా ఫిర్యాది అమ్మకు సరోజమ్మకు తల పైన రక్త గాయమైనది. అనే ఫిర్యాదు మేరకు మల్దకల్ ఎస్ఐ నందికర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది.